# సిరిసిల్లలో నేతన్న ఆత్మహత్య

- నూలుదారమే ఉరితాడు
- వస్త్ర ఆర్డర్లు లేక, బకాయిలు విడుదలకాక ఆగిన సాంచాలు
- ఉపాధి లేక రోడ్డున పడ్డ నేతన్న
- తనతోపాటు భార్య మందులకు రూ.4 వేలు వెచ్చించలేక గోస
- కుటుంబపోషణకూ ఇబ్బందులు
- మనస్తాపంతో ఆత్మహత్య



సిరిసిల్ల ప్రభుత్వ దవాఖాన ఆవరణలో సిరిపురం లక్ష్మీనారాయణ భార్య వజ్రమ్మను ఓదారుస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ)/ తెలంగాణ చౌక్: సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభం ఓ నేతన్నను బలి తీసుకున్నది. ఆర్డర్లు, పెండింగ్ బకాయిలిచ్చి ఆదుకోవాలని వేడుకున్నా రాష్ట్ర సర్కారు కనికరించకపోవడంతో ఓ నేత కార్మికుడి ప్రాణం గాల్లో కలిసింది. సాంచాలు నడవక, ఉపాధి కోల్పోయి కనీసం తనకు, తన భార్య మందుల కొనుగోలుకు చిల్లిగవ్వ లేక, కుటుంబ పోషణ భారమై తీవ్ర మనస్తాపానికి గురై ఓ నేతన్న శనివారం బలవన్మరణానికి పాల్పడ్డాడు. నూలు దారాన్నే ఉరితాడుగా పేనుకుని ఉరేసుకొని తనువు చాలించిన ఘటన కార్మిక క్షేత్రంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల అర్బన్ మండలం రాజీవ్‌నగర్‌కు చెందిన మరమగ్గాల కార్మికుడు సిరిపురం లక్ష్మీనారాయణ (62)కు భార్య, ఇద్దరు కుమారులు. ఉమ్మడి రాష్ట్రంలో కుటుంబాన్ని వదిలి ఉపాధి కోసం భీవండి వెళ్లాడు. అక్కడ పొట్టకు తింటూ సాంచాల పని చేశాడు. అప్పుడు సాంచాలు నడిపిస్తుండగా, జోట ఎగిరి వచ్చి కుడికాలు మోకాలి కింద గుచ్చుకుంది. తీవ్రంగా గాయపడిన లక్ష్మీనారాయణ వైద్యం చేయించుకున్నాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్ ప్రభుత్వం సిరిసిల్ల కార్మికులకు బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చి చేతినిండా పని కల్పించడంతో తొమ్మిదేండ్ల కింద సిరిసిల్లకు తిరిగి వచ్చాడు. కాలికి తగిలిన గాయం పుండుగా మారింది. అయినా కుటుంబ పోషణ కోసం సాంచాలు నడిపిస్తున్నాడు. లక్ష్మీనారాయణ తన పెద్ద కుమారుడు నవీన్‌కు పెండ్లి చేశాడు. నవీన్ టెక్స్‌టైల్స్ పార్కులో సాంచాల పనిచేస్తుండగా, చిన్న కొడుకు వేణు హైదరాబాద్‌లో ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. మూడేండ్ల కింద తల్లి వజ్రమ్మకు పక్షవాతం వచ్చి ఎడమ కాలు, ఎడమ చెయ్యి పడిపోయి మంచాన పడింది. మూడు నెలల కిత్రం తల్లి సేవ కోసం వచ్చిన వేణు ఉద్యోగం వదిలి ఇక్కడే ఉంటున్నాడు.

### మందులకు రూ.4 వేలు లేక..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిరిసిల్ల కార్మికులకు వస్త్ర ఆర్డర్లు ఇవ్వకపోవడం, యజమానులకు రావాల్సిన బకాయిలు ₹290 కోట్లు విడుదల చేయకపోవడంతో మూణ్నెళ్లుగా సాంచాలు బంద్ పడ్డాయి. లక్ష్మీనారాయణ ఉపాధి కోల్పోయి ఆర్థికంగా ఇబ్బంది పడ్డాడు. తనకు, తన భార్యకు మందుల కోసం నెలకు రూ.4 వేలు ఖర్చు చేయలేక గోసపడ్డాడు. కుటుంబ పోషణకు కూడా తిప్పలు పడ్డాడు. పెద్దకొడుకు నవీన్ కూడా ఉపాధి కోల్పోయి ప్రత్యామ్నాయంగా చిన్న హోటల్ పెట్టుకున్నాడు. కానీ, అది సరిగా నడవలేదు. నవీన్ కొడుకు మనీశ్ (5) ఆరోగ్యం బాగాలేక వైద్యానికి రూ.3 లక్షల అప్పు చేశాడు. చిన్న కొడుకు వేణు ఉద్యోగ వేటలో ఉన్నా ప్రయత్నాలు ఫలించడం లేదు. సిరిసిల్లలో పదేండ్ల కిందటి సంక్షోభం పునరావృతం కావడం, ఉపాధి దెబ్బతినడంతో లక్ష్మీనారాయణ తీవ్ర మనస్తాపం చెందాడు. కుటుంబాన్ని పోషించలేక, భార్యకు మందులు కొనడానికి డబ్బులు లేక శనివారం ఉదయం ఇంట్లోనే ఉరివేసుకొని ప్రాణం తీసుకున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పార్టీ ఫిరాయింపులు మొదలుపెట్టిందే కాంగ్రెస్

- కాంగ్రెస్ చెప్పేది ఒకటి.. చేసేదొకటి: కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): దేశంలో ఇతర పార్టీల నుంచి చేరికలు ప్రారంభించిందే కాంగ్రెస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయిస్తే ఆటోమెటిక్‌గా వేటుపడేలా చేస్తామని కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో చేర్చిన నేపథ్యంలో శనివారం ఎక్స్ వేదిగా కేటీఆర్ స్పందించారు. దేశంలో ఇతర పార్టీల నేతల చేరికలను ప్రారంభించిందే కాంగ్రెస్ అని, ఆ పార్టీ ప్రారంభించిన ఆయా రామ్– గయా రామ్ సంస్కృతిపై ఇప్పటికైనా మార్చుకోవడం మంచిదేనని అభిప్రాయపడ్డారు. ఆ హామీ స్వాగతించదగ్గదేనని, కానీ ఆ పార్టీ చెప్పేదొకటి, చేసేదొకటిగా ఉంటుందని విమర్శించారు. ఇతర పార్టీల నుంచి చేర్చుకోబోమంటూనే తెలంగాణలో కారు గుర్తుపై గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు ఎంపీ టికెట్ ఇచ్చిందని మండిపడ్డారు. మరొక బీఆర్ఎస్ ఎమ్మెల్యేను రాజీనామా చేయించకుండానే తన పార్టీలో కలుపుకున్నదని ధ్వజమెత్తారు. రాహుల్‌కు నిబద్ధత ఉంటే ఈ అంశంపై మాట్లాడాలని, లేకుంటే ఆయన ఒక హిపోక్రాట్‌గా మిగిలిపోతారని అన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నుంచి చేరిన ఇద్దరు ఎమ్మెల్యేలను రాజీనామా చేయించడమో, స్పీకర్‌తో అనర్హత వేటు వేయించడమో చేయాలని రాహుల్‌కు సవాల్ విసిరారు.

## వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి పాలకులే కారణం

- కాంగ్రెస్ కక్ష సాధింపు మానుకోవాలి: ఎస్ వీరయ్య

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతోనే వస్త్ర పరిశ్రమలో సంక్షోభం నెలకొన్నదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ వీరయ్య విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై కోపంతో నేతన్నలపై కక్షసాధింపు మానుకొని ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. శనివారం సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో వస్త్ర పరిశ్ర యజమానులు, కార్మికులు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నేతన్న గర్జన సభకు ఆయన హాజరయ్యారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టెక్స్‌టైల్స్ రంగం పూర్తిగా నిర్వీర్యమైందని వీరయ్య విమర్శించారు.

## బీఆర్ఎస్ సమన్వయకర్తల నియామకం

- మల్కాజ్‌గిరి, చేవెళ్ల పరిధిలో ఎంపిక
- అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ప్రకటించిన కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల కోసం బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్తలను నియమించింది. రెండు లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఎంపిక చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం వెల్లడించారు. మల్కాజ్‌గిరి, చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో తొలి విడత సమన్వయకర్తలను ఆయన నియమించారు. ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం, పార్టీ అధినాయకత్వం ఇచ్చే మార్గదర్శకాలు, దిశానిర్దేశాన్ని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులకు తెలిపి నిత్యం ముందుకు సాగడమే లక్ష్యంగా సమన్వయకర్తలు పనిచేస్తారని పార్టీ తెలిపింది.

**మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం**

| అసెంబ్లీ నియోజకవర్గం | సమన్వయకర్త |
|---|---|
| మేడ్చల్ | శంభీపూర్ రాజు |
| మల్కాజిగిరి | నందికంటి శ్రీధర్ |
| కుత్బుల్లాపూర్ | గొట్టిముక్కుల వెంగళరావు |
| కూకట్‌పల్లి | బేతి సుభాష్‌రెడ్డి |
| ఉప్పల్ | జహంగీర్ పాషా |
| ఎల్బీ నగర్ | బొగ్గారపు దయానంద్ గుప్తా |
| సికింద్రాబాద్(కంటోన్మెంట్) | రావుల శ్రీధర్‌రెడ్డి |

**చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం**

| అసెంబ్లీ నియోజకవర్గం | సమన్వయకర్త |
|---|---|
| మహేశ్వరం | కనకమామిడి స్వామిగౌడ్ |
| రాజేంద్రనగర్ | పుట్టం పురుషోత్తంరావు |
| శేరిలింగంపల్లి | కే. నవీన్‌కుమార్ |
| చేవెళ్ల | నాగేందర్‌గౌడ్ |
| పరిగి | గట్టు రామచంద్రరావు |
| వికారాబాద్ | పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి |
| తాండూర్ | బైండ్ల విజయ్‌కుమార్ |

## పరిశ్రమ సంక్షోభంపై ప్రభుత్వం స్పందించాలి

**ఆత్మహత్యలను రాజకీయ కోణంలో చూడొద్దు**

- నేతన్నలకు ఉపాధి చూపాలి
- ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే కేటీఆర్
- అధైర్య పడొద్దు.. అండగా ఉన్నా.. ఆదుకుంటానని భరోసా
- లక్ష్మీనారాయణ కుటుంబసభ్యులకు పార్టీ ఫండ్ ₹50వేల ఆర్థిక సాయంగా అందజేత

*రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కే తారక రామారావు విజ్ఞప్తి చేశారు. ప్రజలు మరణించే స్థాయికి వచ్చినప్పుడు, ఆత్మహత్యలు చేసుకొనే దుస్థితి ఉన్నప్పుడు మానవీయ దృక్పథంతో స్పందించాల్సిన బాధ్యత ఉంటుందని సూచించారు. రాజకీయ కోణంలో చూడకుండా దయచేసి సిరిసిల్లతోపాటు రాష్ట్రంలోని నేతన్నలకు కడుపు నిండా ఉపాధి కల్పించాలని కోరారు. నేతన్న సిరిపురం లక్ష్మీనారాయణ ఆత్మహత్యపై ఆయన శనివారం సిరిసిల్లలో విలేకరులతో మాట్లాడారు. 2014కు సంక్షోభం ఉండేదని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పరిస్థితి మారిందని చెప్పారు. కార్మికులు నెలకు రూ.15 వేలు గౌరవంగా సంపాదించే స్థితికి నాటి కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తుచేశారు. బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్, స్కూల్ యూనిఫాంలు ఇవ్వడం వల్ల సంవత్సరంలో తొమ్మిది నెలలు ఉపాధి లభించిందని చెప్పారు. ప్రతి పాలసీ మార్చాలనే విధానం పెట్టుకోకుండా ప్రజలకు మంచి జరిగితే దానిని కొనసాగించే ఆలోచన చేయాలని సూచించారు. ఒక్కసారే నోటికాడి ముద్దను గుంజుకున్నట్టుగా ప్రభుత్వం వ్యవహరించడం ఎంత మాత్రం మంచిది కాదని హితవు పలికారు. ప్రతిపక్షంగా ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వగలుగుతామని చెప్పారు. కార్మికుల పక్షాన కొట్లాడగలుగుతామని, అయినా, అల్టిమేట్‌గా నేతన్నలు రోడ్డున పడకుండా, ఆత్మహత్యలు చేసుకోకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికే ఉంటుందని స్పష్టం చేశారు.*

### అధైర్య పడొద్దు.. అండగా నేనున్నా: కేటీఆర్ భరోసా

*నేతన్నలు అధైర్య పడొద్దని, అండగా తానున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసా ఇచ్చారు. పనిలేదని ఆగం కావద్దని, సర్కారుతో కొట్లాడి పనికల్పించేలా పోరాడుతానని ధైర్యం కల్పించారు. ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కావని సూచించారు. సిరిపురం లక్ష్మీనారాయణ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిన వెంటనే కేటీఆర్ స్పందించారు. సిరిసిల్ల ప్రభుత్వ దవాఖానకు వెళ్లి లక్ష్మీనారాయణ మృతదేహానికి నివాళులర్పించారు. అక్కడే కుటుంబ సభ్యులను పరామర్శించారు. రోదిస్తున్న భార్య వజ్రమ్మను ఓదార్చి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. పార్టీ ఫండ్ రూ.50 వేలు ఆర్థికసాయాన్ని అందించారు. కార్మికులెవ్వరూ మనోధైర్యం కోల్పోవద్దని, మీకు అండగా తానున్నానని, బీఆర్ఎస్ కార్యకర్తలమంతా వెన్నంటి ఉంటారని ధైర్యం చెప్పారు. లక్ష్మీనారాయణ కుటుంబానికి నేతన్న బీమా ఇప్పించాలని కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. చదువుకున్న ఆయన కొడుక్కి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలని సూచించారు. కేటీఆర్ వెంట బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, నాయకులు బొల్లి రాంమోహన్, కౌన్సిలర్లు పూర్ణచందర్ ఉన్నారు.*

## కాంగ్రెస్ సర్కారు క్షమాపణ చెప్పాలి

- ప్రభుత్వ అలసత్వం వల్లనే కరువు
- దేవాదుల నీళ్లెందుకు ఎత్తిపోయలే?
- కేఆర్ఎంబీ భేటీ వాయిదా ఎందుకు?
- మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య



మీడియాతో మాట్లాడుతున్న పొన్నాల లక్ష్మయ్య. పక్కన వాసుదేవరెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో పంటలు ఎండిపోవడానికి, తాగునీటి కొరతకు కారణమైన కాంగ్రెస్ సర్కారు ప్రజలకు క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వం చేసిన తప్పులు, అనాలోచిత, అనుభవరాహిత్య చర్యల వల్ల రాష్ట్ర ప్రజలు, రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తంచేశారు. రేవంత్ ప్రభుత్వానికి రైతులకు నీళ్లు ఇవ్వడం కంటే రాజకీయాలే ముఖ్యంగా ఉన్నాయని మండిపడ్డారు. కాళేశ్వరం నీటి ఎత్తిపోతలపై రాష్ట్ర మంత్రివర్గం సరైన సమయంలో స్పందించకపోవడంతో రైతాంగానికి తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. శనివారం తెలంగాణభవన్‌లో పొన్నాల మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కేసీఆర్‌పై మాట్లాడే రాష్ట్ర మంత్రులకు సిగ్గుండాలని ఫైరయ్యారు. గోదావరి జలాలపై మాట్లాడే అర్హత కేసీఆర్‌కు లేదని మంత్రి ఉత్తమ్ అనడాన్ని ఆక్షేపించారు. అసెంబ్లీలో నీటిపారుదల అంశంపై కేసీఆర్ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చర్చలో పాల్గొనకుండా పారిపోయింది ఎవరని నిలదీశారు. అన్నారం, సుందిళ్లలో ఉన్న నాలుగు టీఎంసీల నీటిని కిందికి విడుదల చేయకుండా ఎల్లంపల్లిలోకి పంపింగ్ చేసి ఉంటే నీటికొరత సమస్య తగ్గేదని చెప్పారు. ఉమ్మడి వరంగల్ వరప్రదాయిని లాంటి దేవాదుల నుంచి నీటిని ఎందుకు ఎత్తిపోయలేదని నిలదీశారు. దీని కింద 19 రిజర్వాయర్లు ఉన్నాయని, 9 టీఎంసీల నీటిని నింపే అవకాశం ఉందని, 15 టీఎంసీలను వాడుకునే అవకాశం ఉండేదని చెప్పారు. వృథాగా సముద్రంలోకి 48 టీఎంసీలను విడుదల చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉన్న నీళ్లను వాడుకుంటామని అడిగే ధైర్యం లేని కాంగ్రెస్ మంత్రులు, రైతుల పక్షాన నిలబడతారా? అని నిలదీశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అలవికాని హామీలు ఇచ్చి మళ్లీ లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు జాతీయ మ్యానిఫెస్టోతో వచ్చిందని కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి మండిపడ్డారు.

## గద్దర్ కుటుంబానికి కాంగ్రెస్ వంచన

- బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్



హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): గద్దర్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ వంచించిందని బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ విమర్శించారు. కష్ట కాలంలో కాంగ్రెస్ కోసం వయోభారంతో ఉన్నా పాదయాత్రలు చేసి, ఆడి, పాడి అసువులు బాసిన గద్దరన్నను, వారి కుటుంబాన్ని ఆ పార్టీ పచ్చి అవకాశవాదంతో విస్మరించిందని ఆయన ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 2023 ఎన్నికల్లో ఆ పార్టీ గెలుపు కొరకు గద్దరన్న కూతురును పోటీలో నిలబెట్టి, అధికారం చేజిక్కించుకున్నాక వేరే వ్యక్తిని అభ్యర్థిగా ప్రకటించడం పచ్చి మోసమని ధ్వజమెత్తారు. అవకాశవాదంతో గద్దరన్న కుటుంబాన్ని విస్మరించి, అవమానించడం నేరమని తెలిపారు. సినిమా అవార్డులతో సంతోషపెట్టి, రాజ్యాధికారం రాకుండా చేయడం న్యాయమా? అని ప్రశ్నించారు.

### కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీగణేశ్

న్యూఢిల్లీ: కంటోన్మెంట్ ఉప ఎన్నికకు తన అభ్యర్థిగా నారాయణన్ శ్రీగణేశ్ పేరును కాంగ్రెస్ శనివారం అధికారికంగా ప్రకటించింది.

## 'నా హయాంలో అక్రమాలు జరుగలేదు'

- ఆధారాలు ఉంటే సిట్‌కు ఇవ్వండి.. లేదంటే లీగల్ చర్యలు
- టీఎస్‌పీఎస్సీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి



హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ) : పేపర్ లీక్‌లు, అమ్మకాల సమాచారం తనకు తెలియదని టీఎస్‌పీఎస్సీ మాజీ చైర్మన్, ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి అన్నారు. మూడు పేపర్ లీకులు, ఆరు పశ్నపత్రాల అమ్మకాలు అంటూ కాంగ్రెస్ నాయకుడు అనిల్ ఈరవత్రి చేసిన వ్యాఖ్యలపై ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. తన హయాంలో అలాంటివి జరుగలేదని, జరిగినట్టు సమాచారం ఉంటే సిట్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. లేకపోతే లీగల్ చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు. 'నేను మేధావినా, సూడో మేధావినా తర్వాత. మీరు మాత్రం చైర్మన్‌గా అపాయింట్‌మెంట్ కాకపోయినా.. జీవో రాకపోయినా.. ఛార్జ్ తీసుకోకపోయినా.. చైర్మన్ అని రాసుకుని చెలామణి అవుతున్నారు. సూడో అంటే అర్థం అదే. చట్టరీత్యా అది నేరం. కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డి మీకు ఎంత తెలుసో తెలియదుగానీ, నాకు మాత్రం బాగానే తెలుసు. మర్యాదగా మాట్లాడండి. ఎక్స్‌ట్రాలు వద్దు' అని ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ట్వీట్ చేశారు.



నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి. చిత్రంలో నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

## రైతు సమస్యలు పట్టని సర్కార్

**ఐపీఎల్ తో సీఎం రేవంత్ కాలక్షేపం**

- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఫైర్
- అక్రమ కేసులకు భయపడం: ఆర్ఎస్పీ

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 6 : ఓ వైపు పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే సీఎం రేవంత్‌రెడ్డి ఐపీఎల్ టోర్నీ చూస్తూ కాలక్షేపం చేస్తున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సన్నాహక సమావేశానికి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి నిరంజన్‌రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతు సమస్యలను పట్టించుకోకుండా క్రికెట్ మ్యాచ్‌లను చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథలో అవినీతి జరిగిందని ఆరోపించడం దురదృష్టకరమని, బీఆర్ఎస్ హయాంలో జూపల్లి మంత్రిగా ఉన్నప్పుడే పీఆర్ఎల్ఐ, మిషన్ భగీరథ పనులు ప్రారంభమయ్యాయని, పీఆర్ఎల్ఐ పనులు 20 శాతం పూర్తయితే.. 90 శాతం నిధులు డ్రా చేసిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇప్పుడు మంత్రివర్గంలోనే ఉన్నాడు కదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే సహించలేదని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు.



సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరిలో ఏర్పాటుచేసిన భువనగిరి పార్లమెంట్ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి. చిత్రంలో అభ్యర్థి క్యామ మల్లేశ్, జడ్పీ చైర్‌పర్సన్లు గుజ్జ దీపిక, ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, పార్టీ నేత కంచర్ల రామకృష్ణారెడ్డి

## కాంగ్రెస్ పాలనలోనే రైతు ఆత్మహత్యలు

- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఫైర్

నాగారం, ఏప్రిల్ 6 : 'అసమర్థ కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఇది ప్రకృతి వైపరీత్యం కాదు.. మనుషుల వైపరీత్యం. ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గ్రామాల్లో నిలదీయాలి' అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరిలో శనివారం ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మండుటెండను సైతం ఖాతరు చేయకుండా రైతుల కష్టాలు తెలుసుకునేందుకు కేసీఆర్ వస్తుంటే.. పట్టించుకోకుండా క్రికెట్ మ్యాచ్‌లతో పాలకులు ఎంజాయ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల హామీలైన రూ.2 లక్షల రుణమాఫీ, రూ.500 బోనస్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్లు గుజ్జ దీపిక, సందీప్ రెడ్డి, భువనగిరి అభ్యర్థి క్యామ మల్లేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్, భిక్షమయ్యగౌడ్, నాయకులు రామకృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, రజాక్ పాల్గొన్నారు.


# కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

**శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో**

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439



| వధువు కావలెను | వరుడు కావలెను |
|---|---|
| ★రెడ్డి:31 Yrs, 5'8", M.Tech, Job & Business, 25 to 30 Lakhs P/A, 10 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999 | ★రెడ్డి:24 Yrs, 5'4", Fair, B.Tech, Hyd, 6 Cr. ప్రాపర్టీ గల వధువుకు US/ Canada/ India వరుడు కావలెను. 7207930999 |
| ★కాపు:29 Yrs, 5'9", MS, USA, 175 K, I 140 గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888 | ★రెడ్డి:26 Yrs, 5'7", MS, USA, సాఫ్ట్‌వేర్, 170K, 40 Cr. ప్రాపర్టీ వధువుకు తగిన వరుడు కావలెను. 9646960888 |
| ★మున్నూరు కాపు:29 Yrs, 5'8", BE, సెంట్రల్ గవర్నమెంట్, పైలెట్, 25 Lakhs, 20 Cr. ప్రాపర్టీ గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229 | ★కాపు:25 Yrs, 5'3", M.Tech (IIT), సాఫ్ట్‌వేర్, 13 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599 |
| ★పద్మశాలి:29 Yrs, 5'9", B.Tech, (IIT), సాఫ్ట్‌వేర్, 90 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777 | ★మున్నూరు కాపు:28 Yrs, 5'3", MS, USA, సాఫ్ట్‌వేర్, 170K, H1B, వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229 |
| ★ముదిరాజ్: 31 Yrs, 5'11", B.Tech, సాఫ్ట్‌వేర్, Hyd, 22 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599 | ★క్షత్రియ:26 Yrs, 5'3", B.Tech, సాఫ్ట్‌వేర్, 40,000/- PM గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777 |
| ★వెలమ:35 Yrs, 5'11" MS, USA, సాఫ్ట్‌వేర్, 180 K, I140 వరుడికి తగిన వధువు కావలెను. 9701960229 | ★గౌడ: 24 Yrs, 5'3", B.Com., ప్రైవేట్ జాబ్,40,000/- PM గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599 |
| ★మాల:28 Yrs, 5'9", B.Tech, (IIT), సాఫ్ట్‌వేర్, 22 Lakhs P/A, వరుడికి తగిన వధువు కావలెను. 9248064777 | ★మాల: 24 Yrs, 5'2", B.Tech, సాఫ్ట్‌వేర్, 6 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229 |
| ★మాదిగ:32 Yrs, 5'11", B.Tech, సాఫ్ట్‌వేర్, 25 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888 | ★మాదిగ: 27 Yrs, 5'4", M.Tech, సాఫ్ట్‌వేర్, 10 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777 |
| ★CASTE NO BAR: 28 Yrs, 5'11" BE, సాఫ్ట్‌వేర్, 29 Lakhs P/A, వరుడికి తగిన వధువు కావలెను. 9030315599 | ★Cast No Bar:26 Yrs, 5'4", B.Tech, సాఫ్ట్‌వేర్, 19 Lakhs P/A, వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888 |
| ★2వ పెళ్ళి–రెడ్డి: 35 Yrs, 5'6", B.Tech, సెంట్రల్ గవర్నమెంట్ జాబ్, 15 Lakhs P/A, వరుడికి తగిన వధువు కావలెను. 7207930999 | ★2వ పెళ్ళి–ముదిరాజ్: 33 Yrs, 5'3", M.Pharmacy, మెడికల్ కోడింగ్, 25,000/- PM వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999 |

**కళ్యాణ వేదికలు**

★ 14-04-2024 బ్రాహ్మణ వధూవరుల స్వయంవరం (Online) Free Registration Bhavani Matrimony, Hyd. Ph: 9704656103 (9533608887-WhatsApp)

★ T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D.Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

4 లైన్ల ప్రకటనకు 500/- [+GSTఅదనం]
ప్రతి అదనపు లైనుకు 125/-
98480 77857

**TATA INSTITUTE OF FUNDAMENTAL RESEARCH, Hyd.**
(A Deemed to be University)
36/P, Gopanpally Village, Serilingampally Mandal, Ranga Reddy District, Hyderabad, Telangana – 500 046
Advertisement No. 2024/04
Applications are invited for Admission to TIFR, Hyderabad under the Subject Boards of Physics & Chemistry
Ph.D. & Integrated M.Sc.-Ph.D. Programmes
Starting from August, 2024
For application procedure & to apply online, please visit https://gsadmissions.tifrh.res.in
or write to Academic Coordinator Email: gsadmissions@tifrh.res.in
The last date for submitting online applications is 30 April, 2024

**బహిరంగ ప్రకటన**

తేది: 06-04-2024

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా సమాచారమివ్వునది ఏమనగా నా క్లయింట్లు దిగువ షెడ్యూల్ నందు వివరించబడిన ఆస్తి కొనుగోలుకు సంబంధించి సదరు ఆస్తి యజమానులతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆస్తి వివరాలు మరియు యజమానుల పేర్లు షెడ్యూల్ నందు వివరించబడినవి. నా క్లయింట్లు పాక్షిక అమ్మక ప్రతిఫలం కూడా చెల్లించారు. ఒకవేళ ఎవరైనా వ్యక్తి షెడ్యూలు నందు వివరించబడిన ఆస్తి నందు ఏదైనా హక్కు, వాటా, టైటిల్, క్లెయిమ్, స్వాధీనత లేదా ఏ రకమైన ఆసక్తిని కలిగి ఉన్నచో వారు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి **ఏడు (7) రోజులలోగా** సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారుని సంప్రదించగలరు. **ఏడు (7) రోజులలోగా** ఏ విధమైన క్లెయిమ్స్ రానిపక్షంలో ఏ వ్యక్తికి సదరు షెడ్యూలు ఆస్తినందు ఏ విధమైన హక్కు లేదా క్లెయిమ్ లేదని భావించబడుతుంది మరియు నా క్లయింట్లు మొత్తం అమ్మకం ప్రతిఫలాన్ని చెల్లించుట ద్వారా అవసరమైన డాక్యుమెంట్లు అనగా సేల్ డీడ్స్/AGPA మొ॥ రిజిస్ట్రేషన్‌తో ముందుకు సాగుతారు. ఆ తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ విధమైన క్లెయిమ్స్ అంగీకరించబడవు.

**షెడ్యూల్**

| ఆస్తుల వివరణ | యజమానుల పేరు |
|---|---|
| PTIN నెం. 1041605135 కలిగిన, ఓల్డ్ మలక్‌పేట్, హైదరాబాద్ వద్దగల 166.6 చ.గజాల భూమి విస్తీర్ణంతో నెం. 16-10-27/143 గల ఇల్లు. | **శ్రీ సరసం మధుసూధన్ రెడ్డి,** తండ్రి: లేట్ శ్రీ పాపిరెడ్డి రాంరెడ్డి, R/o. ఇం.నెం. 16-10-27/143, మున్సిపల్ కాలనీ, మలక్‌పేట్, హైదరాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500 036. |
| PTIN నెం. 1065528054, 1065528053, 1065528052 మరియు 1041605136 కలిగిన, ఓల్డ్ మలక్‌పేట్, హైదరాబాద్ వద్దగల 325 చ.గజాల భూమి విస్తీర్ణంతో నెం. 16-10-27/143/1 to 4 గల ఇల్లు. | **శ్రీమతి సరసం రూపారెడ్డి,** భర్త: శ్రీ ఎస్. మధుసూధన్ రెడ్డి, R/o. ఇం.నెం. 16-10-27/143, మున్సిపల్ కాలనీ, మలక్‌పేట్, హైదరాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500 036. |

సం/- (V. మనోహర్ రావు), అడ్వకేట్
ప్లాట్ నెం. 399, రోడ్ నెం.81, ఫేజ్-3, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500 033, **ఫోన్: 9346472367.**

**CENTRAL INSTITUTE OF PETROCHEMICALS ENGINEERING & TECHNOLOGY (CIPET)**
(Department of Chemicals & Petrochemicals, Ministry of Chemicals & Fertilizers, Govt. of India)
IDA, Phase-II, Cherlapally, Hyderabad – 500 051
Ph: 040 – 27263750 / 27264040 Email: hyderabad@cipet.gov.in Website : cipet.gov.in
CIPET Admission in Diploma Level Programs for the academic year 2024 – 25
CIPET ADMISSION TEST 2024
AICTE Approved Courses | EXCELLENT PLACEMENT TRACK RECORD
Apply Online: https://cipet24.onlineregistrationform.org/CIPET/

| S.No. | Name of Course | Course Duration | Entry Qualification |
|---|---|---|---|
| 1 | Diploma in Plastics Mould Technology (DPMT) | 3 Years | 10th Std. |
| 2 | Diploma in Plastics Technology (DPT) | 3 Years | 10th Std. |
| 3 | Post Graduate Diploma in Plastics Processing &Testing (PGD-PPT) | 2 Years | 3 Years Degree in Science |
| 4 | Post Diploma in Plastics Mould Design with CAD / CAM (PD-PMD with CAD/CAM) | 1 1/2 Years | Diploma in Mechanical / Plastics / Polymer / Tool / Tool & Die Making / Production / Mechatronics / Automobile / Petrochemicals / Industrial / Instrumentation Engineering / Technology or DPMT / DPT or Equivalent |

*Candidates appearing for the entry qualification examination are also eligible to apply for all the above courses
*Candidates who have passed Intermediate / ITI can join in Diploma 2nd year (Lateral Entry) directly
No Age Bar I Eligible for Scholarship I Separate Hostel Accommodation for Boys & Girls

| CIPET ADMISSION TEST (CAT) | | |
|---|---|---|
| | Date of opening for CAT Online application submission | 26.03.2024 |
| | Date of closure for CAT application submission | 31.05.2024 |
| | Date of CAT all over India | 09.06.2024 |
| | Date of commencement of courses | 1st Week of August 2024 |

Further Details Please contact
9618677011, 8374064444, 8093140230, 7731058232, 8712865080, 9494844571